తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, జనవరి 6, 2026 | సంపుటి-6 సంచిక-19 పేజీలు-10
The Largest Readers Local Digital Daily

## నర్సింగ్ ఆఫీసర్లు, కాంటిజెంట్
# పోస్టులను భర్తీ చేయాలి

- జిల్లా కలెక్టర్‌ను కోరిన ఐఎన్టీయూసీ నేతలు

సంగారెడ్డి, జనవరి 5 (సిరిన్యూస్) :సంగారెడ్డి జిల్లాలోని డీఎంహెచ్ పరిధిలో నర్సింగ్ ఆఫీసర్స్, కాంటిజెంట్ వర్కర్స్ కాంట్రాక్టు పోస్టుల భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎన్టీయూసీ 3194) జిల్లా అధ్యక్షుడు ఎస్.గుండయ్య, కార్యదర్శి ఎర్ర భాస్కర్‌రావు, కోశాధికారి ఎస్.రాములు కలిసి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు సోమవారం ప్రజావాణిలో కోరారు.

3



# రెండ్లగూడలో ఎర్ర మట్టి దందా !







ఎర్రచందనం ఎలా ఖరీదైన వస్తువువో అదేస్థాయిలో ఎర్రమట్టి ఖరీదైనది కావడంతో వ్యాపారులకు కాసులు కురిపిస్తోంది.. కొంతకాలం నుంచి ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్ భూముల్లో దర్జాగా ఎర్రమట్టి తవ్వకాలు చేస్తూ అక్రమ దందాను యథేచ్ఛగా చేపడుతున్నారు. మట్టి తవ్వకాలు చేపడుతూ అక్రమార్కులు అధికారులకు చిక్కకుండా జాగ్రతలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

హత్నూర, జనవరి 5 (సిరిన్యూస్) :

- రూటుమార్చిన మట్టి మాఫియా
- ప్రైవేట్ పొలాల్లో ఇల్లీగల్‌గా తవ్వకాలు
- నిద్రావస్థలో అధికారగణం
- వ్యాపారంగా మల్చుకుంటున్న లీడర్లు

2



# పురపోరుకు సై

- త్వరలో షెడ్యూల్ జారీ కానుండడంతో రాజకీయ పార్టీల అప్రమత్తం
- గాడ్ ఫాదర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాల్లో ఆశావహులు
- మునిసిపల్ పీఠాలపై ముఖ్యనేతల కన్ను
- ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ప్రధాన పార్టీలు

8

## జీవనాన్ని కోల్పోతున్న
# వయో వృద్ధులు !

- తలనొప్పిగా మారుతున్న జీవన్ ప్రమాణ్ పత్రం
- వేలిముద్రలు పడక... ఐరిస్ రాక ఇబ్బందులు
- గుంటూరు పెన్షన్ కార్యాలయంలో సిబ్బంది నిర్లక్ష్యం
- వేధింపులకు గురి చేస్తున్న సిబ్బంది
- ఆవేదన వ్యక్తం చేస్తున్న వృద్ధులు

3



# రెండ్లగూడలో ఎర్ర మట్టి దందా !

ఎర్రచందనం ఎలా ఖరీదైన వస్తువువో అదేస్థాయిలో ఎర్రమట్టి ఖరీదైనది కావడంతో వ్యాపారులకు కాసులు కురిపిస్తోంది.. కొంతకాలం నుంచి ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్ భూముల్లో దర్జాగా ఎర్రమట్టి తవ్వకాలు చేస్తూ అక్రమ దందాను యథేచ్ఛగా చేపడుతున్నారు. మట్టి తవ్వకాలు చేపడుతూ అక్రమార్కులు అధికారులకు చిక్కకుండా జాగ్రతలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.


హత్నూర, జనవరి 5 (సిరిన్యూస్):

- రూటుమార్చిన మట్టి మాఫియా
- ప్రైవేట్ పొలాల్లో ఇల్లీగల్‌గా తవ్వకాలు
- నిద్రావస్థలో అధికారగణం
- వ్యాపారంగా మల్చుకుంటున్న లీడర్లు

అక్రమార్కులు రాత్రి సమయంలో మట్టితవ్వకాలు నిర్వహించి హత్నూర మండలం రెండ్లగూడ గ్రామం నుంచి ఎర్రమట్టి తీసుకుపోయి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులు కిందిస్థాయి అధికారులు మట్టి వ్యాపారులకు ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతకొంత కాలంగా మట్టి మాఫియా పెరిగిపోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా అక్రమార్కులు మాత్రం రాత్రి సయమంలో మట్టిని దోచుకుపోతుండడంతో అధికారులకు చిక్కడం లేదని రెవెన్యూ అధికారులు వివరిస్తున్నారు. ముఖ్యంగా జనవరి నెల నుంచి మట్టిమాఫియా మండలంలో వారి కార్యకలాపాలను జోరుగా కొనసాగిస్తున్నారు. ఎర్రమట్టికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో రాత్రి సమయంలోనే మట్టిని తవ్వి దోచుకుంటున్నారు. ఇప్పటికైన సంబంధిత అక్రమార్కులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇలావుండగా హత్నూర మండలం రెండ్లగూడ గ్రామంలో జరుగుతున్నది అభివృద్ధి కాదు వ్యవస్థాపిత పర్యావరణ నేరమని పర్యావరణ వేత్తలు వాపోతున్నారు. పగలు, రాత్రి తేడాలేకుండా లారీలల్లో ఎర్రమట్టిని తోడుతున్నారు. చట్టాలు మట్టి కింద కప్పివేయబడ్డాయి..మాఫియా గుప్పిట్లో అధికారులు సేద తీరుతున్నారు.. ఈ దోపిడీకి అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మాత్రం నిద్రలో మగ్గుతున్నారు.

## ఇల్లీగల్ దందాకు అధికారుల సపోర్టు...

హత్నూర మండలం రెండ్లగూడలో ఇల్లీగల్ దందాకు పోలీస్, పొలిటికల్, రెవెన్యూ, మైనింగ్ సపోర్టు ఫుల్ గా ఉందనే చర్చ జరుగుతోంది. మట్టి దందా చేసే మాఫియా టిప్పర్‌కు ఒకరేటు, ట్రాక్టర్‌కు మరో రేటు మాట్లాడుకొని నెలనెలా మామూళ్ళు అధికారులకు, లీడర్లకు ఇస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కొందరు లీడర్లు దీన్ని బిజినెస్‌గా మార్చుకున్నట్లు తెలుస్తోంది. రోజుకు 20-30 టిప్పర్లు, పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇల్లీగల్ మట్టి దందాను కొనసాగిస్తున్నారు. నెలకు లక్షల రూపాయలు చేతులు మారుస్తూ భూములను కొల్లగొడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. అంతేగాకుండా రెండ్లగూడలో మట్టి తోడడం వల్ల భూములు వ్యవసాయానికి పనికి రాకుండా పోతున్నాయి. పక్క పొలాల రైతులు ఆ గుంతలతో ఇబ్బందులు పడుతున్నారు.



# జీవనాన్ని కోల్పోతున్న వయో వృద్ధులు !





- తలనొప్పిగా మారుతున్న జీవన్ ప్రమాణ్ పత్రం
- వేలిముద్రలు పడక... ఐరిస్ రాక ఇబ్బందులు
- గుంటూరు పెన్షన్ కార్యాలయంలో సిబ్బంది నిర్లక్ష్యం
- వేధింపులకు గురి చేస్తున్న సిబ్బంది
- ఆవేదన వ్యక్తం చేస్తున్న వృద్ధులు



**గుంటూరు, జనవరి 5 :** అరవై సంవత్సరాలు దాటిన వృద్ధులు పలువురికి చేతి వేళ్లు అరిగిపోయి వేలి ముద్రలు పడక, కండ్లు స్కాన్ కాకపోవడంతో గత మూడు, నాలుగు నెలల నుండి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పింఛన్లు కోల్పోతున్నారు. వయో భారం వల్ల కొంతమందికి చేతి వేళ్లు అరిగిపోయి వేలి ముద్రలు పడటం లేదు. మరికొంత మందికి కంటి శుక్లల సమస్య వల్ల ఆపరేషన్ చేయించుకున్న వారికి, కంటిలో ఏదైనా సమస్య ఉన్న వారికి కండ్లు స్కాన్ కాకపోవడంతో పింఛన్లు అందుకోవడవంలో ఇబ్బందులు పడుతున్నారు. పెన్షన్ పై ఆధారపడి జీవనం సాగిస్తున్న వృద్ధులకు వేలి ముద్రలు, కంటి స్కానింగ్‌తో సంబంధం లేకుండా నగదు నేరుగా ఇవ్వాలని వృద్ధులు కోరుతున్నారు. అయితే గుంటూరు తాలుకా పెన్షన్ కార్యాలయంలో వృద్ధుల పాట్లు చెప్పనలవి కావు. జీవన్ ప్రమాణ్ పోర్టల్, బ్యాంకుల సమాచారం ప్రకారం, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ తిరస్కరణకు ప్రధానంగా పెన్షన్ పంపిణీ ఏజెన్సీ అంటే బ్యాంకు లేదా పోస్టాఫీస్ వద్ద ఉన్న రికార్డులతో మీరు లైఫ్ సర్టిఫికెట్ కోసం సమర్పించిన వివరాలు సరిపోలకపోవడం, పెన్షన్ పేమెంట్ ఆర్డర్ నంబర్‌ను సరిగా నమోదు చేయకపోవడం. బ్యాంకు లేదా ట్రెజరీ ఖాతా వివరాలు తప్పుగా ఇవ్వడం వంటివి కారణాలవుతుంటాయి. అలాగే పేరు, పుట్టిన తేదీ వంటి వివరాలు ఆధార్ కార్డులోని డేటాతో సరిపోలక పోవడం, వేలిముద్రలు లేదా ఐరిస్ (కంటిపాప) స్కాన్ స్పష్టంగా లేకపోవడం, కాలక్రమేణా లేదా అనారోగ్యం కారణంగా బయోమెట్రిక్ వివరాలు ఆధార్ రికార్డులతో సరిపోలకపోవడం, పెన్షన్ ఖాతాకు సరైన ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేయకపోవడం వంటివీ రిజెక్ట్ చేసేందుకు కారణాల వుతుంటాయి. ఈ సమస్యలను వయోవృద్ధులు తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్య. జీవన్ ప్రమాణ్ పత్రం ఇవ్వడానికి కార్యాలయాలకు వెళ్తే ఐరిస్, వేలిముద్రలు పడకపోవడంతో ఏం చేయాలో తెలియడం లేదని పలువురు వాపోతున్నారు.

గుంటూరు పెన్షన్

కార్యాలయంలో జీవన్ ప్రమాణ్ పత్రం ఇవ్వడానికి రేపు, మాపు అంటూ అక్కడి సిబ్బంది తిప్పించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అసలే వృద్ధులు..ఒంటరిగా రాలేని పరిస్థితి..తోడు కుటుంబీకులు ఉండాల్సిందే. దీనివల్ల వృద్ధుల పెన్షన్ కోసం సమర్పించే జీవన్ ప్రమాణ్ చికాకుగా మారుతుందని వాపోతున్నారు. తోడులేకుండా ఒంటరిగా ఉంటే వారికి, ఐరిస్, వేలిముద్రలు రాని వారికి నేరుగా వారి ఇంటికి పెన్షన్ కార్యాలయం సిబ్బంది వెళ్ళి జీవన్ ప్రమాణ్ పత్రం అందించేలా చర్యలు తీసుకోవాలి. కానీ ఆ దిశగా అధికారులు పనిచేయడం లేదు. ఒకవేళ వృద్ధులు వ్యయప్రయాసలు పడి పెన్షన్ కార్యాలయానికి వెళ్తే రేపు, మాపు అంటూ వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ఇదేంటని ప్రశ్నిస్తే చీదరించుకోవడం, బెదిరించడం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు, ప్రభుత్వాలు పట్టించుకొని వయో వృద్ధులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

# నర్సింగ్ ఆఫీసర్లు, కాంటిజెంట్ పోస్టులను భర్తీ చేయాలి





- జిల్లా కలెక్టర్‌ను కోరిన ఐఎన్టీయూసీ నేతలు

**సంగారెడ్డి, జనవరి 5 (సిరిన్యూస్) :** సంగారెడ్డి జిల్లాలోని డీఎంహెచ్ పరిధిలో నర్సింగ్ ఆఫీసర్స్, కాంటిజెంట్ వర్కర్స్ కాంట్రాక్టు పోస్టుల భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎన్టీయూసీ 3194) జిల్లా అధ్యక్షుడు ఎస్.గుండయ్య, కార్యదర్శి ఎర్న భాస్కర్‌రావు, కోశాధికారి ఎస్.రాములు కలిసి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు సోమవారం ప్రజావాణిలో కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో రెండేళ్ళ నుండి వివిధ విభాగాలలో పోస్టులు ఖాళీలను భర్తీ చేయడానికి రాష్ట్ర కమీషనర్, ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాలతో గత సంవత్సరం ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చి దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అయితే దరఖాస్తులు స్వీకరించినా భర్తీ చేయడంలో జాప్యం చేసినట్లు తెలిపారు. అవే పోస్టులకు తిరిగి ఏప్రిల్‌లో 117 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి మెరిట్ లిస్ట్ కూడా తయారు చేసినట్లు చెప్పారు. కాగా పెండింగ్లో ఉన్న 21 క్యాటగిరీలకు 19 క్యాటగిరీలు భర్తీ చేసి రెండు క్యాటగిరీలు తప్ప అన్ని పోస్టులు భర్తీ చేసి ముఖ్యమైన నర్సింగ్ ఆఫీసర్స్, కాంటిజెంట్ వర్కట్స్ కాంట్రాక్ట్ పోస్టులు భర్తీ చేయలేదని తెలిపారు. దీంతో ముఖ్యమైన పోస్టులు భర్తీ చేయక పోవడంతో 24 గంటల పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు షిఫ్టుల చొప్పున నర్సింగ్ ఆఫీసర్స్ విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. కానీ చాలా చోట్ల పోస్టులు ఖాళీగా ఉండడంతో ప్రసూతి సేవలు, గర్భిణీల చెకప్స్, ఓపి సేవలు నిర్వహించడంలో ప్రజలు, సిబ్బంది చాలా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా భర్తీకాని నర్సింగ్ ఆఫీసర్స్, కాంటిజెంట్ వర్కర్స్ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగుల సమస్యను పరిష్కరించాలని కోరారు.

# పటాన్‌చెరు కేంద్రంగా నూతన ఏసీపీ కార్యాలయం ఏర్పాటు చేయండి



- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డిని కోరిన పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, జనవరి 5 (సిరి న్యూస్):** నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు డివిజన్ పరిధిలో పరిపాలన సౌలభ్యం, ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన ఏసిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సైబరాబాద్ కమిషనర్ రమేష్ రెడ్డిని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. సోమవారం ఉదయం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ రమేష్ రెడ్డితో ఎమ్మెల్యే జిఎం ఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆసియా లోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరొంది.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజక వర్గంలో నూతనంగా చేపడుతున్న పోలీస్ స్టేషన్ల విభజన ప్రక్రియను ప్రజల అవసరాలకు, అభిప్రాయాలకు అనుగుణంగా చేపట్టాలని కోరారు. ఇప్పటికే ఈ విషయాల పై డిజిపి శివధర్ రెడ్డికి సైతం విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ప్రధానంగా పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రంగా పనిచేయాల్సిన ఏసిపి కార్యాలయాన్ని ఆర్సీపురం పేరుతో ఆర్ సి పురం కేంద్రంగా ఏర్పాటు చేశారని, దీని మూలంగా స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. పటాన్ చెరు పట్టణంలో జాతీయ రహదారికి అనుకొని, ప్రజలందరికీ అనువుగా అధునాతన సౌకర్యాలతో ఇటీవల 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో డీఎస్పీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, పనులు సైతం ప్రారంభమయ్యాయని తెలిపారు. నూతన భవనంలో పటాన్ చెరు పేరుతో ఏసిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు పోలీస్ స్టేషన్ను నార్సింగి ఏసిపి కార్యాలయం పరిధి లోకి చేర్చారని, రామచంద్రపురం ఏసిపి పరిధి లోని చందా నగర్ పోలీస్ స్టేషన్ కి బదులుగా కొల్లూరు పోలీస్ స్టేషన్ ను చేర్చాలని కోరారు. దీని మూలంగా పరిపాలనా పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. పటాన్ చెరు కేంద్రంగా పనిచేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ విభజన ప్రక్రియలో ఇస్నాపూర్ పరిధి లోకి వెళ్లడం జరిగిందని తెలిపారు. పటాన్ చెరు కేంద్రంగా నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ రమేష్ రెడ్డి, త్వరలోనే సానుకూల నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

# ఓటర్ లిస్ట్ పై అఖిలపక్ష సమావేశం



**గుమ్మడిదల జనవరి 5 (సిరి న్యూస్) :** త్వరలో గుమ్మడిదల పురపాలక సంఘంకు జరిగే ఎన్నికలలో భాగంగా ఓటర్ జాబితా విషయమై అన్ని పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలు కమిషనర్ దశరథ అధ్యక్షతన పురపాలక సంఘం పరిధిలోని అన్ని పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం మున్సిపల్ పరిధిలో జరిగే ఎన్నికలలో 22 వార్డులుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వార్డులలో ఏవైనా పొరపాట్లు ఉంటే రాతపూర్వకంగా అందజేయాలని గతంలో కోరడం జరిగింది ఇదే విషయమై అన్ని పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు.

# మున్సిపల్ ఎన్నికలపై ముందస్తు సమావేశం




**పటాన్ చెరు, జనవరి 5 (సిరి న్యూస్):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మునిసిపల్ సాధారణ ఎన్నికల నిర్వహణ కొరకు సోమవారం నాడు ఇంద్రేశం మున్సిపల్ ఆఫీస్ లో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఓటరు డ్రాఫ్ట్ రోల్ ను మునిసిపల్ కార్యాలయములో విడుదల చేశారు. ఈ జాబితాలను తేదీ 05.01.2026 వరకు అభ్యతరాలను స్వీకరించుటకు ఆదేశాలు జారీ చేశారు. సోమ వారం నాడు మునిసిపల్ పరిధి లోని గుర్తింపు పొందిన రాజకీయ ప్రజా ప్రతినిధులతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు. ఓటరు డ్రాఫ్ట్ రోల్ పై సవరణలు చేయుటకు గాను 12 అభ్యంతరాలను కమిషనర్ అంద జేశారు. ఒక వార్డు ఓటరు, మరో వార్డులో నమోదయి వుండటము, ఒకే కాలనీ ఓటర్లు వివిధ వార్డులలో నమోదు కావడం వంటి అభ్యంతరాలను పరిష్కరించుటకు వారికి సమావేశం లో పాల్గొన్న ఎన్నికల అధికారి అమరేందర్ రెడ్డి వివరించారు.

# జ్ఞాపకాలను గుర్తుచేసిన 'హోంకమింగ్'




**పటాన్ చెరు, జనవరి 5 (సిరి న్యూస్):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని 'హోంకమింగ్-2025' పేరిట నిర్వహించినట్టు డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, ప్రస్తుత విద్యార్థులను ఒకచోట చేర్చి, ఉమ్మడి వారసత్వం, శాశ్వత సంబంధాల వేడుకలో ఒక చిరస్మరణీయమైన మైలురాయిగా నిలిచిపోయేలా చేసిందన్నారు. ఇందులో పాల్గొన పూర్వ విద్యార్థులు తమ ప్రియమైన జ్ఞాపకాలను తిరిగి గుర్తుచేసుకోవడం, వ్యక్తిగత అనుభవాలను ఇతరులతో పంచుకోవడం, వారి వృత్తిపరమైన ప్రయాణాల పై అవగాహనను కల్పించినట్టు తెలియజేశారు. అర్థవంతమైన సంభాషణలకు ఒక శక్తివంతమైన వేదికను ఈ కార్యక్రమం అందించిందన్నారు. విద్యార్థులలో ప్రేరణను పెంపొందిస్తూ విద్యాసంస్థ, దాని పూర్వ విద్యార్థుల మధ్య జీవితకాల బంధాన్ని బలోపేతం చేసినట్టు డైరెక్టర్ తెలిపారు. ఇది గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ యొక్క శాశ్వత వారసత్వానికి, బలమైన, విద్యా సమాజాన్ని పెంపొందించడానికి దాని నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఒక తీపి జ్ఞాపకంగా మార్చిన పూర్వ విద్యార్థులు, అతిథు లందరికీ డైరెక్టర్ మిశ్రా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తును రూపొందించడంలో సమాజం, ఉమ్మడి చరిత్ర, సామూహిక వృద్ధి యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసే శక్తివంతమైన సాధనంగా ఈ హోంకమింగ్ నిలిచిందన్నారు. ఈ సంబంధాలను బలోపేతం చేయడానికి, రాబోయే తరాలకు చెందిన వారనే భావాన్ని పెంపొందించడానికి స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కట్టుబడి ఉందని డైరెక్టర్ తెలియజేశారు.

# జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపిక









**గుమ్మడిదల, జనవరి 5 (సిరి న్యూస్):** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసిలో నిర్వహిస్తున్నటువంటి జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడలకు ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ పురుషుల విభాగంలో ప్రభు, మహిళల విభాగంలో ఎం సుమలత, బాయ్ కే హారిక లు ఎంపికైనట్లు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఐత. పరంజ్యోతి, ఆర్ వెంకటేశ్వర్లు, పాల సాయిరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి కే రవీందర్, ఏ కృష్ణ, రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న రోజుల్లో వాలీబాల్ క్రీడలకు తెలంగాణ రాష్ట్రం పుట్టినిల్లుగా మారనుందని అన్నారు. మారుమూల ప్రాంతాలకు చెందినటువంటి వాలీబాల్ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడా ప్రదర్శనలు ఇచ్చే విధంగా తయారు చేయడంలో కేవలం ఉమ్మడి మెదక్ జిల్లాకే సాధ్యపడుతుందన్నారు. ప్రతిభగల క్రీడాకారులను గుర్తించి వారికి వివిధ స్థాయిలలో పంపడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామన్నారు.

# కుటుంబ కలహాలతో భార్యాభర్తల ఆత్మహత్య





**అమీన్ పూర్, జనవరి 5 (సిరిన్యూస్) :** కుటుంబ కలహాలతో భార్య భర్తలు వేరువేరుగా ఆత్మహత్య చేసుకున్న సంఘటన అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐలాపూర్ తాండలో చోటుచేసుకుంది. అమీన్ పూర్ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కర్నూలు జిల్లా వీరవెల్లి గ్రామానికి చెందిన లాల్ శేఖర్ (32) భార్య అనూష (26) తో కలిసి బ్రతుకుదెరువు నిమిత్తం ఐలాపూర్ తండా కి వచ్చి నివాసం ఉంటు దోబీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఆదివారం గొడవ జరగడంతో అనూష అక్కడే ఉండే తల్లి గారి ఇంటికి వెళ్లిపోయింది. అక్కడ తల్లి గారి ఇంట్లో సోమవారం ఎవరు లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న లాల్ శేఖర్ అక్కడికి వెళ్లి తలుపులు పగలగొట్టి చూడగా భార్య అనూష ఉరివేసుకొని చనిపోయి ఉంది. దాంతో భయాందోళనకు గురైన లాల్ శేఖర్ తన ఇంటికి వెళ్లి ఇంట్లోని ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.







## ఘనంగా ముగిసిన జాతీయ స్థాయి

# బాడీ బిల్డింగ్ పోటీలు

- ఓవరాల్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ గా ఓం ప్రకాష్
- మెన్స్ ఫిజిక్ ఛాంపియన్ ఆఫ్ చాంపియన్ గా షోయబ్
- వివిధ రాష్ట్రాల నుండి హాజరైన 250 మంది బాడీ బిల్డర్స్
- తెల్లవారు జామున రెండు గంటల వరకు హోరా హోరీగా కొనసాగిన పోటీలు
- పటాన్ చెరు లో జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయం
- క్రీడల అభివృద్ధికి ఎమ్మెల్యే జీఎంఆర్ కృషి ప్రశంస నీయం
- ఆంధ్రప్రదేశ్ శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి
- విజేతలకు ట్రోఫీలు, 50వేల రూపాయలు చొప్పున బహుమతులు అందజేసిన గూడెం మధుసూదన్ రెడ్డి

**పటాన్ చెరు, జనవరి 5 (సిరి న్యూస్) :** పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యం తో పటాన్ చెరు డివిజన్ పరిధి లోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం రాత్రి అట్ట హాసంగా ముగిసాయి. వివిధ రాష్ట్రాల నుండి సుమారు 250 మందికి పైగా బాడీ బిల్డర్లు పోటీలలో పాల్గొని తమ దేహ దారుడ్యాలను ప్రదర్శించారు. సోమవారం తెల్లవారుజాము వరకు హోరా హోరీగా పోటీలు కొనసా గాయి. పటాన్ చెరు నియోజకవర్గం చరిత్ర లోనే మొట్టమొదటి సారిగా నిర్వహించిన బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు అందరినీ అలరించాయి. బాడీ బిల్డర్ల ప్రదర్శన ప్రతి ఒక్కరిని మంత్రముగ్ధుల్ని చేశాయి. ఓవరాల్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ గా ఓం ప్రకాష్, మెన్స్ ఫిజిక్ ఛాంపియన్ ఆఫ్ చాంపియన్ గా షోయబ్ లు ఘన విజయం సాధించారు. వీరికి 50 వేల రూపాయలు చొప్పున ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కుమారుడు గూడెం విక్రమ్ రెడ్డిల చేతుల మీదుగా నగదు బహు మతులు, ట్రోఫీలు అందజేశారు. పోటీల ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఓమర్, షకీల్.లను ప్రత్యేకంగా అభినందించారు.

**పటాన్ చెరులో జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం అభినందనీయం**

**ఆంధ్రప్రదేశ్ శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి**

**పటాన్ చెరు పట్టణంలో జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు** నిర్వహించడం అభినందనీయమని, క్రీడల పట్ల అమితమైన ఆసక్తి కలిగిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఉండటం నియోజక వర్గం ప్రజల అదృష్టమని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అన్నారు. జిఎంఆర్ క్లాసిక్ జాతీయ బాడీ బిల్డింగ్ పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ క్రికెట్ లాంటి క్రీడల పట్ల మక్కువ చూపుతున్నారని.. ఇలాంటి సమయంలో బాడీ బిల్డింగ్ అంశంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ వారిలో ఆసక్తి పెంపొందించేలా జాతీయ స్థాయి పోటీలను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చైనా మాంజను విక్రయిస్తే కఠిన చర్యలు

- ఎస్ఐ క్రాంతి కుమార్ పాటిల్

**ఝరాసంగం జనవరి 5 (సిరి న్యూస్):** సంక్రాంతి పండగ సందర్భంగా గాలిపటాల ఎగరవేసే సమయంలో చైనా మాంజ వినియోగం వల్ల తలెత్తే ప్రమాదాలపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్.ఐ క్రాంతి కుమార్ పాటిల్ తెలిపారు.

ఝరాసంగం పలు గ్రామాలలో గాలిపటాలు వినోదం పేరుతో చైనా మాంజ వాడటం వల్ల పక్షులు , మనుషులు, పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందన్నారు. గాలిపటాలు ఎద రడానికి ఉపయోగించే నైలాన్,సింథటిక్, దారాలకు పూత పూసిన చైనా మాంజ అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఈ మాంజా కారణంగా పక్షులు గాయపడడం, మరణించడం, ద్విచక్ర వాహనాలకు మాధలు జరగడం, విద్యుత్ వైర్లకు దారాలు తగలడం ప్రమాదాలు జరగడం వంటి ఘటనలు చోటు చేసుకుంటాయన్నారు. ఈ నేపథ్యంలో జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో చైనా ఆదేశాల మేరకు రాష్ట్రంలో చైనా మాంజ వినియో గాన్ని పూర్తిగా నిషేధించినట్లు నిన్నటిం చారు. చైనా మాంజను నిల్వచేసిన, రవాణా చేస్తున్నారు చేసిన తయారు చేసిన లేదా అమ్మిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈ కేసులో బిఎన్ఎస్ సెక్షన్ 223,125 తో పాటు పర్యా వరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 5,15 కింద కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఎవరైనా తయారీ,అమ్మకం లేదా రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100 కుసమా చారం ఎవ్వలాని ఎస్.ఐ క్రాంతి కుమార్ పాటిల్ ప్రజాలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహ కారంతోనే ప్రమాదంలో నివారించి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని ప్రజలందరికీ సంక్రాంతి పండగా శుభాకాం క్షలు తెలిపారు.




## గ్రామ అభివృద్ధి కోసమై ఎల్లప్పుడు తన సహకారం

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట, జనవరి 5 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామ ఉప సర్పంచ్,వార్డు మెంబర్ లు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అభినందిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసమే తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ మాధవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, నిజాంపూర్ గ్రామ నూతన ఉప సర్పంచ్ చిట్కుల బుచ్చి రాములు, వార్డు మెంబర్లు నాయకుడి మురళి, బైనగారి గోపాల్, అంకన్న గారి మౌనిక నరేష్, తలారి నిర్మల ప్రకాష్, ఎర్ర జయమ్మ మాజీ సర్పంచ్ కరుణాకర్, మాజీ ఉపస ర్పంచ్ రవి, మాజీ పిఏసిఏ డైరెక్టర్ విఠల్ రెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, రైతు నాయకులు రాజశేఖర్ రెడ్డి, మధుమోహన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు అనిల్, ప్రభాకర్, రామాచా,రి కలీల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఖబ్జాకు గురౌతున్న శిఖం భూమి కాపాడండి

- ప్రజావాణిలో జీర్లపల్లి వాసుల పిర్యాదు



**ఝరాసంగం జనవరి 5 (సిరి న్యూస్) :** ప్రజా ప్రయోజనలాకు ఉపయోగ పడే శిఖం భూమి కబ్జాకు గురౌతుందని రెవెన్యూ అధికారులు స్పందించి ఖబ్జా నుండి భూమిని కాపాడాలని సోమవారం మండల పరిధిలోని జీర్లపల్లి వాసులు సర్పంచ్ బొబ్బిలిగామ అమరేశ్వరిశివమణి లెటర్ ప్యాడ్‌తో ప్రజావాణిలో తహ సీల్దార్ తిరుమలరావు కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన శిఖం భూమి సర్వేనెంబర్ 10 లో ఉందని పక్కనే 11 సర్వే నెంబర్‌లో పట్టా భూమి ఉన్న పట్టాదారు శిఖం భూమిని కలుపు కుని ఫెన్సింగ్ వేస్తున్నారని వెంటనే అధికారులు జోక్యం చేసుకుని భూమిని కాపాడాలని వారు కోరారు. గ్రామస్తులు వెంకట్‌రెడ్డి, రాంచందర్, జాకీర్, నర్సిములు, ఏసు, మాణయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**సదాశివపేట, జనవరి 5 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇద్దరు లబ్దిదారులకు కొత్త మసూల జహీదాబి 53000 ల చెక్కు, కుమ్మరి రాములమ్మకు 60 వేల రూపాయల చెక్కు ఇవ్వడం జరిగింది. టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ పిఏసిఎస్ చైర్మన్ పబ్బతి రత్నాకర్ రెడ్డి, రాజు, ప్రభు, నవీన్ యాదవ్, సురేష్, సామెల్, బాబు, చోటు, బాలయ్య, నాగేష్, నవీన్, యాదుళ్ళ తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# గుమ్మడిదల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచూపిస్తాం

- మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్

**గుమ్మడిదల, జనవరి 5 (సిరి న్యూస్) :** రాబోయే గుమ్మడిదల మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చూపించి చైర్మన్ పీఠానికి కైవసం చేసుకుంటామని గుమ్మడిదల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం దొమడుగులో ఏర్పాటు చేసిన సమవేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సారధ్యంలో గ్రామాలలో పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. రైతు రుణమాఫీ, గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ చాలా పటిష్టంగా ఉందని ప్రతి కార్యకర్త పార్టీకి అంకిత భావంతో పనిచేసే కరుడుగట్టిన కార్యకర్తలు బలంగా ఉన్నారని అన్నారు. మున్సిపాలిటీలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తూ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని అన్నారు. గడిచిన పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ఎంపీ కంటేస్టెడ్ అభ్యర్థి నీలం మధు నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకుపోతామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పుట్టా నర్సింగ్ రావు, బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, మద్ది



వీరారెడ్డి, నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, నరేందర్ రెడ్డి, తుడుం శ్రీను నాయకత్వంలో తప్పకుండా గుమ్మడిదల మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

# కలెక్టర్ చేతుల మీదుగా కానుకుంట విద్యార్థికి ప్రశంస

- భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో క్రీడా విభాగంలో ఎంపిక




**గుమ్మడిదల, జనవరి 5 (సిరి న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా కానుకుంట విద్యార్థి ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సోమవారం సంగారెడ్డిలో జరిగిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో వివిధ విభాగాలలో ఉత్తమ ప్రదర్శన చేసిన పదిమంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది అందులో భాగంగా గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని భావనకు క్రీడల విభాగంలో ప్రశంసా పత్రంతో పాటు మేమేటో కిడ్స్ అందుకున్నారు. ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీరజ, ఫిజికల్ డైరెక్టర్ విజేతకుమారి అభినందించారు. ఈ అవకాశాన్ని ప్రేరణగా తీసుకొని పాఠశాలలోని బాలికలు వారికి నచ్చిన విభాగాలలో ముందుకెళ్లాలని, ఈ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థుల్ని తగిన శిక్షణ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రజిని కుమారి, పెంచలయ్య, రమేష్, శివ కుమార్, అప్పిరెడ్డి, సువర్చల, రాజేశ్వరి, బబిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయండి

- గుమ్మడిదల నుండి అన్నారం వరకు నూతన తార్ రోడ్
- మున్సిపల్ అధికారులు చొరవ చూపాలని గ్రామస్తుల మొర

**గుమ్మడిదల, జనవరి 5 (సిరి న్యూస్) :** జాతీయ ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. జాతీయ ప్రధాన రహదారి 765 డి రోడ్డు పైన నూతన తార్ రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. మున్సిపల్ కేంద్రమైన గుమ్మడిదల నుండి అన్నారం వరకు గల ప్రధాన రహదారిపై ఉన్న గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం గ్రామాలలోని ప్రధాన కూడలిల వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ ప్రధాన రహదారి గుండా నిత్యం గ్రామ ప్రజలు పనుల నిమిత్తం తిరగడం మూలాన భారీ వాహనాలు స్పీడుగా వచ్చి ప్రమాదాలు జరగడంతో పాటు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఈ విషయాన్ని అధికారులు, నాయకులు దృష్టిలో పెట్టుకొని స్పీడ్ బ్రేకర్ లను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. గతంలో మున్సిపల్ కార్యాలయం ముందు వాహనం ఢీ కొట్టి యూటర్న్ వద్ద ప్రాణాలు కోల్పోయిన విషయం అందరికీ తెలిసినదే. అదేవిధంగా అన్నారం నుండి గుమ్మడిదల వరకు ప్రధాన కూడలిలో తోపాటు యుటర్నింగ్ ల వద్ద వద్ద స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం మూలాన తరచూ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అదేవిధంగా పాఠశాల జోన్ల వద్ద విద్యార్థులు రోడ్డు దాటుతున్న సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు. పాఠశాల జోన్ వద్ద తప్పకుండా స్పీడ్ బైకులను ఏర్పాటు చేయాలని విద్యార్థులు వారి తల్లి దండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై



మాజీ గ్రామ సర్పంచ్ తులసి దాస్ తో పాటు గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్ కు స్పీడ్ బ్రేకర్లతో పాటు యూటర్న్ లను సవరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయమై గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ తగు చొరవచూపి నూతన తార్ రోడ్ పై ప్రమాదాలు చోటు చేసుకోకుండా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ పరిధిలోని గ్రామస్తులు కోరుతున్నారు.

# శిథిలావస్థలో ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల



**చిలిపిచేడ్ జనవరి 5 (సిరిన్యూస్) :** చిలిపిచేడ్ మండల కేంద్రంలో ప్రజావాణి కార్యాలయం లో జగ్గంపేట గ్రామంలో ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల శిథిలవస్తలో ఉన్నప్పటికీ కూడా అధికారులు వచ్చి చూసి వెళ్ళిపోయారు.గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేకపోవడంతో ఈ ప్రజావాణి కార్యక్రమంలో నూతనంగా పాఠశాల భవనం మంజూరు చేయగలరని జగ్గంపేట మాజీ సర్పంచ్ సికింద్రాపురం పోచయ్య, ఏవో దివ్య, ఎంపీడీవో ప్రవీణ్ నాయక్, ఎమ్మార్వో సహదేవ్ కు వినతి పత్రం అందజేశారు.

# సేవాలాల్ జయంతికి పాత స్థలాన్నేకేటాయించాలని తహసీల్దార్‌కు వినతి

**నార్సింగి, జనవరి 5 (సిరి న్యూస్) :** తాము గత 15 సం నుంచి సేవాలాల్ జయంతి అదే స్థలంలో నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా అక్కడే నిర్వహించడానికి అనుమతులు ఇవ్వాలని పెద్ద తాండా నాయకులు బిక్యా నాయక్, నితిన్ నాయక్, సక్రూ నాయక్ తహసీల్దార్ గ్రేస్ బాయి కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్ద తాండా, చిన్న తాండా, జప్తి శివునూరు తాండా, శంఖాపూర్ తాండా, వల్లభాపూర్ తండా వాసులను గత 15 సంగా మండల కేంద్రంలో తమ ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని, అక్కడ సేవాలాల్ జెండా ఏర్పాటు చేశామని తెలిపారు. అటవీ శాఖ అధికారులు ఆ స్థలం తమకు చెందిందని అక్కడ ఏర్పాటు చేసిన సేవాలాల్ మహారాజ్ జెండా ను తొలగించారని అన్నారు. జెండా తొలగించిన వారి పై తగిన చర్యలు తీసుకోవాలని, మా



ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతి ఉత్సవాలను 15 ఏళ్లుగా నిర్వహిస్తున్న స్థలంలోనే నిర్వహించడానికి అనుమతులు ఇవ్వాలని పేర్కొంటూ తహసీల్దార్ గ్రేస్ బాయి కు వినతి పత్రం అందజేశామని అన్నారు. తహసీల్దార్ సానుకూలంగా స్పందించారని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

# సిరి క్యాలెండర్ ఆవిష్కరణ

**చిలిపిచేడ్, జనవరి 5 (సిరి న్యూస్) :** చిలిపిచెడు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోప్రవీణ్ నాయక్ సిరి క్యాలెండర్ ఆవిష్కరించాడు. తాసిల్దార్ ఆఫీస్ లో ఎమ్మార్వో సహదేవ్, ఆర్ఐ సునీల్ చౌహన్, గణేష్,కు క్యాలెండర్ ప్రవీణ్ అందజేయడం జరిగింది.



# నరసింహ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

- ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- తరలి వచ్చిన అభిమానులు శ్రేయోభిలాషులు కార్యకర్తలు
- ఎన్ఎన్జీ యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- బీరంగూడ ప్రజలకు రుణపడి ఉండి రాబోయే రోజుల్లో శరవేగంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు
- బీరంగూడ గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడిస్తాం





**అమీన్ పూర్, జనవరి 5 (సిరిన్యూస్):** అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధి బీరంగూడ మండే మార్కెట్లో ఎన్ఎన్ జి యువసేన ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బీరంగూడ లోని మండే మార్కెట్లో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాదిమంది అభిమానులు శ్రేయోభిలాషులు కార్యకర్తలు వేడుకలకు హాజరై నరసింహ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు నరసింహ గౌడ్ గారితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో నరసింహ గౌడ్ మరింత ముందుకు వెళ్లాలని ఆయన అభిలాషించారు. ఈసందర్భంగా ఎన్ ఎన్ జి యువసేన ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారు కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందని.. అనివార్య కారణాల వల్ల హాజరు కావడం లేదని అతి త్వరలో ఇంటికి వచ్చి భోజనం చేస్తారని తెలియజేశారని నరసింహ గౌడ్ తెలిపారు. కెసిఆర్ గారు, కేటీఆర్ గారు, హరీష్ రావు గారు, డైనమిక్ ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గార్ల ఆశీస్సులు, ప్రజల దీవెనలతో బీరంగూడ గడ్డపైన గులాబీ జెండాను రెపరెపలాడిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సదాశివపేట, జనవరి 5 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సదాశివపేట పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న అధ్యక్షతన పట్టణంలోని 26 వార్డు నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై దిశ నిర్దేశం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సదాశివపేట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యాలను ప్రజలకు వివరించాలని గుర్తు చేసారు. నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. అధికారం లేదని అధైర్య పడాల్సిన పనిలేదు అని రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు. రిజర్వేషన్ ఏంవచ్చిన ఐక్యంగా కలసి పని చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈసమావేశంలో మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, కొత్త గొల్ల కృష్ణా, కోడూరు అంజయ్య, కోడూరు రమేష్, పట్టణ వార్డు ముఖ్యులు , మాజీ కౌన్సిలర్ లు , పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# పెన్షనర్ల బకాయి డబ్బులు ఇప్పించండి

- ఎమ్మెల్యే కు వినతి పత్రం ఇచ్చిన పెన్షనర్లు



**పటాన్ చెరు, జనవరి 5 (సిరి న్యూస్):** 2024 మార్చి నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల కు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు వెంటనే ఇప్పించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావాలని రామచంద్ర పురం యూనిట్ పెన్షనర్ల సంఘం స్థానిక శాసనసభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సాయంత్రం స్థానిక క్యాంప్ ఆఫీస్ లో ఆయన ను కలసి ఒక వినతి పత్రం అందజేశారు. ఈ విషయంలో పై అధికారులకు తెలియ జేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో సంఘం బాధ్యులు రాంరెడ్డి, రాములు, పోచయ్య, కే వి రవీందర్, సుగుణ, రమణా చార్యులు, శంకరయ్య, బసవరాజు, మాణయ్య, విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల పురపాలక సంఘం ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తాం



- నూతన మున్సిపాలిటీనీ అభివృధి మార్గంలో తీర్చి దిద్దుతాం
- ప్రజాక్షేత్రంలో పోరాడుతాం
- పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు అండగా నిలుస్తాం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
- వివిధ పార్టీలో నుంచి యువకుల చేరిక
- పార్టీలో నూతన ఉత్సాహం

**గుమ్మడిదల, జనవరి 5 (సిరి న్యూస్):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ సమృద్ధి, అభివృద్ధికి ప్రతీకగా గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీనీ అభివృద్ధి మార్గంలో తీర్చిదిద్దేందుకు పార్టీ ప్రజాక్షేత్రంలో బలంగా పోరాడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటిని ఎండగడుతూ పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలిచి భారీ మెజారిటీతో గుమ్మడిదల గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులోనూ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, విజయభాస్కర్ రెడ్డి, హుస్సేన్, సర్పంచ్ కొమ్ము శీను, మాజీ సర్పంచ్ లు రాజశేఖర్,వేణు, మురళి, నాయకులు రాజేష్, బాలకృష్ణ రెడ్డి, దేవేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి,మొగులయ్య సంజీవరెడ్డి, రామ్ రెడ్డి, కుమార్,నరహరి, రాజు, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, రుక్మారెడ్డి, ఆంజనేయులు, గోపాల్, అశోక్, మురళి, చక్రపాణి, భాస్కర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎంఎన్ఆర్ యువసేన కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరిక**

గుమ్మడిదల మున్సిపల్ పరిధి లోని వీరన్నగూడెం వార్డుకు చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో వీరన్నగూడెం గ్రామానికి చెందిన విజయ్, భీమ్ రాజు, కుమార్, గణేష్, రాజు లకు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. సీజీఆర్ ప్రత్యేక చొరవ ఆయన చేసే సంక్షేమ కార్యక్రమాలకు యువతకు ఆదర్శంగా ముందుకు పోతున్నందున పార్టీల చేరినట్లు వారు తెలిపారు. యువతకు వెన్ను తట్టి ముందుకు తీసుకపోతున్నందున ఆయనకు మద్దతుగా పార్టీలో చేరినట్లు వాళ్ళు తెలిపారు.

# డాకూరులో ఆరేళ్ల బాలుడికి కరెంట్‌షాక్

- పతంగి మాంజ'కు విద్యుత్ సరఫరాతో ప్రమాదం
- ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు

**అందోలు జనవరి 5 (సిరి న్యూస్):** అందోలు మండలం డాకూరు గ్రామంలో అరవింద్ (6) బాలుడు గాలిపటం ఎగరవేస్తుండడంతో ప్రమాదం .స్థానిక డబుల్‌బెడ్ రూం వద్ద ఉన్న హైటెన్షన్ తీగలకు గాలిపటానికి మాంజ కు చిక్కిన దారం. గట్టిగా లాగడంతో విద్యుత్ షాక్. ఒళ్లంతా కాలిపోయి తీవ్రగాయాలయ్యాయి. చిలప్‌చెడ్ మండలం ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన అరవింద్. డాకూరు గ్రామంలోని పెద్దనాన్న గడ్డమీది సుగ్రీవ్ వద్దకు తల్లి స్వప్నతో కలిసి వచ్చిన బాలుడు.సరదాగా కొద్ది సేపు గాలిపటాన్ని ఎగరవేయాలనుకొని ప్రమాదానికి గురయ్యాడు. వెంటనే జోగిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపూ పరిస్థితి విషమం. సంగారెడ్డి ఆసుపత్రి తరలింపు వైద్య ల సూచన మేరకు హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు. తీవ్రంగా గాయపడ్డ బాలుడు అరవింద్.

## జహీరాబాద్ మండలం చిరాగ్ పల్లి వద్ద ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

తనిఖీల్లో 0.42గ్రాముల ఎండిఎం డ్రగ్స్, 13.8లీటర్ల నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, 8.8 లీటర్ల మద్యం ను స్వాధీనం ముగ్గురి పై కేసు నమోదు.

# పురపోరుకు సై

- త్వరలో షెడ్యూల్ జారీ కానుండడంతో రాజకీయ పార్టీల అప్రమత్తం
- గాడ్ ఫాదర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాల్లో ఆశావహులు
- మునిసిపల్ పీఠాలపై ముఖ్యనేతల కన్ను
- ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ప్రధాన పార్టీలు
- ఏర్పాట్లకు సిద్ధమవుతున్న అధికారులు
- రిజర్వేషన్లపై ఆశావహుల్లో ఉత్కంఠ
- ఓటర్ల జాబితాపై అభ్యంతరాల దాఖలు

**ఉమ్మడి మెదక్ బ్యూరో:జనవరి5(సిరి న్యూస్) :** పురపాలక సంఘాల పోరుకు అన్ని రాజకీయ పార్టీలు అప్రమత్తమవుతున్నాయి.ఈ నెల ఆఖరి వారం లేదా ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికల నోటిఫికేషన్ జారీకానున్నట్టు ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తుండడంతో కదలిక మొదలైంది. ఎన్నికల బరిలో దిగేందుకు ఉవ్విళ్లూరుతున్న ఆశావ హులు తమ సత్తాచాటుకునేందుకు నడుం బిగిస్తున్నారు. పార్టీ ముఖ్యనేతలు, గాడ్ ఫాదర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ సర్పంచ్ సీట్లను దక్కించుకున్న కాంగ్రెస్. పట్టణ ప్రాంతాల్లోనూ తమకు మద్దతు ఉందని నిరూపించుకునేందుకు ఉవ్విళ్లూరుతోంది.బిఆర్ఎస్, బీజేపీ లు సైతం అధికార కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేందుకు రెడీ అవుతున్నాయి.

**19 మున్సిపాలిటీలు 410 వార్డులు**

ఉమ్మడి మెదక్ జిల్లాలో 19 మున్సిపాలిటీలు, 410 వార్డులున్నాయి.ఆయా మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు ఆశావహులు ఇప్పటి నుంచే సన్నాహాలు మొదలు పెట్టారు. అవకాశం కోసం ఎదురుచూస్తున్న ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు పోటీకి ఆసక్తి కనబరుస్తున్నారు.ఉమ్మడి జిల్లాలోని 19 మున్సిపాలిటీల్లో వార్డు కౌన్సిలర్లు గా పోటీచేసేందుకు ఉవ్విలూరుతున్నారు.అందరిని కలుస్తూ ప్రచారం చేసుకోవడం అప్పుడే మొదలు పెట్టారు.వ్యక్తిగత సర్వేలు చేసుకుంటున్నారు.పార్టీ నేతలు టికెట్ల కోసం ప్రసన్నం చేసుకుంటున్నారు.పార్టీ కార్యాలయాలు, మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యే లు, మాజీ ఎమ్మెల్యే ల వద్ద పెద్ద ఎత్తున్న ఆశావాహులు కనిపిస్తున్నారు.

**రాజకీయ పార్టీలో కదలిక**

పురపాలక సంఘాలకు ఎన్నికల్లో పోటీకి రాజ కీయ పార్టీల నాయకులు క్రియాశీలకమవుతున్నారు. మున్సిపాలిటీల్లో పట్టు సాధించాలనే పట్టుదలతో కార్యరంగంలోకి దూసుకపోతున్నారు. ప్రధాన పార్టీల నాయకులు ప్రత్యేక సమావేశాలకు సిద్ధమవుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లాలోని దాదాపు అన్ని పురపాలక సంఘాలు ఆ పార్టీ గుప్పిట్లోకి వెళ్లిపోయాయి. మెజారిటీ సంఘాలకు చైర్మన్లుగా, వార్డు కౌన్సిలర్లుగా బీఆర్ఎస్ పార్టీకి చెందినవారే ఎన్నికయ్యారు. కానీ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారాయి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది. పురపాలికలను సైతం హస్తగతం చేసుకోవాలనే దృఢ సంకల్పంతో ఉన్నది. మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మేరకు పావులు కదుపుతోంది. బీజేపీ సైతం మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటేందుకు సమా యత్తం అవుతోంది. పార్టీ కార్యకర్తలను ఇప్పటినుంచే సన్నద్ధులను చేస్తోంది. పార్టీ గుర్తులతో నిర్వహించే ఈ ఎన్నికలను అన్ని పార్టీలు సవాల్ గా తీసుకుంటు న్నాయి. గెలుపు కోసం వ్యూహరచనలు మొదలు పెట్టాయి. బల్దియాల్లో ఎక్కువ స్థానాలను గెలుచుకొని పీఠాలను దక్కించుకునేందుకు పార్టీలు కౌన్సి లర్ అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోనున్నాయి. మున్సిపల్ చైర్మన్ పదవులపై ఇప్పటి నుంచే చర్చలు జరుగుతున్నాయి. నేతల వారసులను కూడా ఎన్నికల్లో దింపేందుకు కసరత్తుచేస్తున్నారు.

**రిజర్వేషన్లపై చూపు**

మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఆశావహులు దృష్టిసారిస్తున్నారు. ఈ సారి రిజర్వేషన్లు ఎలా ఉంటాయోనన్న ఉత్కంఠకు లోనవుతున్నారు. తమకు అనుకూలంగా రిజర్వేషన్ అవుతుందా లేదా అని తర్జనభర్జన పడుతున్నారు. చైర్మన్ పీఠంతో పాటు ఆయా వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేసే ఆశావహులు రిజర్వేషన్ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2014, 2020లో అమలయ్యే రిజర్వేషన్లే ఈఎన్నికల్లో కొనసాగిస్తారా? లేక మార్పులు ఏమైనా ఉంటాయా? అన్న చర్చ జరుగుతోంది. మరో వైపు ఈ రిజర్వేషన్లను రద్దుచేసి రొటేషన్ విధానంలో ఎన్నికలు నిర్వహించవచ్చునన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఎన్నికల్లో పోటీకి ఆశావహుల్లో ఎవరికి వారే అంచనాలు వేసుకుంటున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానికసంస్థల రిజర్వేషన్లు పదేళ్లు వర్తింపజేస్తూ చట్టం చేసింది. దాన్ని కాదని ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో రొటే షన్ పద్ధతిని కాంగ్రెస్ ప్రభుత్వం వర్తింపజేసింది. ఈ నేపథ్యంలో పురపాలక సంఘాల్లో పాతరిజర్వేషన్ల ప్రకారమా? రొటేషన్ విధానామా? తేలాల్సి ఉంది. ప్రస్తుతం వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రచురణ కోసం నోటిఫికేషన్ విడుదల కావడంతో రిజర్వేషన్లు వార్డులు పెంపు తదితర అంశాలపై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకునే వరకు వేచి చూడాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.




**దాఖలవుతున్న అభ్యంతరాలు**

మరో పక్క ఆశావహులు ఓటర్లు ముసాయిదా ఓటర్ల జాబితాలపై దృష్టి సారించారు. మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లి అక్కడి బోర్డులపై ప్రదర్శించిన జాబితాలను పరిశీలిస్తున్నారు. ఓటర్ల జాబితాలో పొరపాట్లు ఏమైనా ఉంటే అభ్యంతరాలను దాఖలు చేస్తున్నారు. తాము పోటీ చేసే వార్డుల్లోని ఓటర్ల పేర్లు వేరే వార్డుల జాబితాల్లో చేరాయా లేక ఇతర వార్డుల్లోని ఓటర్ల పేర్లు తమ వార్డుల్లోకి వచ్చాయా? అని నిశితంగా తనఖీ చేస్తున్నారు. అటువంటి పొరపాట్లు కనిపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారు. అభ్యంతరాల దాఖలుకు నేటితో ముగిసింది.ఈనెల 10వ తేదీన తుది జాబితాను ప్రకటిస్తారు. 2023 అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ల జాబితా ప్రామాణికంగానే పురపాలక ఎన్నికలు జరగనున్నాయి.






# ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు


**నార్సింగి, జనవరి 5 (సిరి న్యూస్) :** కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజావాణి కార్యక్రమం కోసం ప్రజలు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం కలగకుండా అన్ని మండలాలలో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించిన ప్రకారం సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి లో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రేస్ బాయి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి సోమవారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మండల పరిధి గ్రామాల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని, మండలానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని, తమ పరిధిలోని సమస్యలు త్వరిత గతంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. పెద్ద సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి పరిష్కరించ బడతాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కార సౌలభ్యం కోసం మండల తహశీల్దార్ కార్యాలయాలలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారని, సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళాల్సిన అవసరం లేదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం లో నార్సింగి మండలం నుంచి రెవెన్యూ కు సంబంధించిన రెండు ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా ఆవుల గోపాల్ రెడ్డి

- ప్రమాణ స్వీకారోత్సవంలో ఘనంగా సన్మానం
- పాల్గొన మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 5 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా చిన్న శంకరంపేట మండలం జంగరాయి సర్పంచ్ ఆవుల గోపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మెదక్ వెంకటేశ్వర గార్డెన్లో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు చిలుముల సుహాసిని రెడ్డి, రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శంకర్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ హాజరై నూతన అధ్యక్షులు గోపాల్ రెడ్డి జిల్లా కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రతి గ్రామంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని సూచించారు. ప్రజలు అవకాశం ఇచ్చి సర్పంచులుగా ఎందుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శంకర్ యాదవ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ పూర్తి చేసిందని తెలిపారు. సంక్షేమ పథకాలు అభివృద్ధి దిశగా గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరశురామ్ గౌడ్, నాయకులు చిట్కూల్ మహిపాల్ రెడ్డి, సుప్రభాత రావ్, రమేష్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## మెదక్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షునిగా చంద్రం కృష్ణ గౌడ్

- ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తా
- సర్పంచుల సమస్యలపై ప్రత్యేక దృష్టి
- అవకాశం ఇచ్చిన వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు
- ప్రజా సమస్యలే ఎజెండాగా పనిచేస్తా
- జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్
- టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు
- సోషల్ మీడియాలో శుభాకాంక్షల వెల్లువ

**కౌడిపల్లి జనవరి 5 (సిరి న్యూస్) :** మెదక్ లో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవం ఎన్నుకున్నారు సోమవారం మెదక్ జిల్లా కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జిల్లా సర్పంచుల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా సర్పంచుల ఫోరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా కౌడిపల్లి సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో మెదక్ జిల్లా సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు పేరు పేరునా అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు తన సాయ శక్తుల పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లా సర్పంచులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు చేరవేసి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేరుస్తానని అన్నారు. సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువ చంద్రం కృష్ణ గౌడ్ కు ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవం కావడం ప్రకటన వెలుపడడంతో కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో కృష్ణ గౌడ్ ను సత్కరించి మిఠాయిలు పంచి టపాకాయలు కాల్చారు.. ఈ కార్యక్రమంలో డీ సీ సీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గోపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గం, సభ్యులు, నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభుగా వెలసిన శివయ్యకు ఘనమైన పూజలు





**తూప్రాన్ జనవరి 5 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలం జేజపట్నం ఇస్లాంపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రోజు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పార్వతి పతహే హర హర మహాదేవ శంభో శంకర శివయ్యకు పంచామృత బిల్వార్చన అభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చన గణపతి పూజ నవగ్రహాల పూజ నిర్వహించారు ఆలయ పూజారి అత్రేయ శర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు సోమవారం రోజు కావడంతో రామప్ప గుట్ట దేవాలయంలో భక్తులు సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# కష్టపడి చదువుతే పేదరికం అడ్డురాదు

- తూప్రాన్ ఎస్ఐ జ్యోతి



**తూప్రాన్ జనవరి 5 (సిరి న్యూస్) :** తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శివానందం బదిలీపై వెళ్లడంతో తూప్రాన్ ఎస్ఐ 2 గా విధులు నిర్వహిస్తున్న జ్యోతి సోమవారం రోజు ఎస్ఐ బాధ్యతలు తీసుకున్నారు ఎస్ఐ జ్యోతి మాట్లాడుతూ తనది సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకోడు గ్రామము మధ్యతరగతి వ్యవసాయ కుటుంబమని తండ్రి నాంది రాజయ్య తల్లి నాంది సత్యవా దంపతుల కూతుర్ని ఎంతో కష్టపడి నన్ను చదివించారు పేద కుటుంబంలో పుట్టిన కష్టపడి చదువుకొని 2023వ సంవత్సరంలో ఎస్ఐ జాబు సాధించానని కష్టపడి చదివి అనుకున్న జాబును సాధించుకున్న వెల్దుర్తి పోలీస్ స్టేషన్ లో ప్రొబిషన్ ఎస్ఐ గా తరువాత తూప్రాన్ ఎస్ఐ 2 గా రావడం జరిగింది ఈరోజు తూప్రాన్ ఎస్ఐ గా బాధ్యతలు తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని కష్టపడి చదివితే పేదరికం అడ్డు రాదని చదువుకునే అమ్మాయిలు తనను స్ఫూర్తిగా తీసుకోవాలని చదువుకునే సమయంలోనే అమ్మాయిలు అబ్బాయిలు లక్ష్యాన్ని ఎంచుకోవాలని తూప్రాన్ ఎస్ఐ జ్యోతి తెలిపారు..

# రైతులు యూరియా గురించి అధర్య పడొద్దు

- ఎరువుల కొనుగోలులో పట్టాదారు పాస్ బుక్, ఆధార్ జిరాక్సులు తప్పనిసరి
- అవసరం మెరకే యూరియా కొనుగోలు చేయాలి
- అవసరం మేరకు యూరియా నిలువలు • ఏడీఏ పుణ్యావతి





**కౌడిపల్లి జనవరి 5 ( సిరీ న్యూస్) :** యాసంగి పంటలకు అవసరమైన ఎరువులు యూరియా నిలువలు ఉన్నాయని రైతులు అధైర్య పడుద్దని వ్యవసాయ సహాయ సంచాలకులు పుణ్యవతి అన్నారు సోమవారం మండల వ్యవసాయ అధికారిణి స్వప్న తో కలిసి కౌడిపల్లి మండల పరిధి మహమ్మద్ నగర్ గేట్ లో పిఎసిఎస్ కౌడిపల్లి లోని డి సి ఎం ఎస్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఇందులో భాగంగా ఏ డి ఏ పుణ్యవతి రైతులతో మాట్లా డుతూ ప్రస్తుతం యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని రైతులెవరు అధైర్యపడవద్దని రైతులకు సూచించారు అలాగే రైతులు యూరియా కొనుగోలు సమ యంలో తప్పనిసరిగా పట్టా పాస్బుక్ ఆధార్ కార్డు తీసుకువచ్చి భూమి వివరాలకు అనుగుణంగా యూరియా కొనుగోలు చేయాలని డీలర్లు అట్టి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని డీలర్లకు సూచించారు. రైతులు అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సొసైటీ సీఈవో దుర్గా గౌడ్ సిబ్బంది విష్ణు,కిషన్, డీసీఎంఎస్ ప్రోపరేటర్ జై గౌడ్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధిహామీ పనులు ప్రారంభించిన సర్పంచ్



**చిలిపిచేడ్, జనవరి 5 (సిరి న్యూస్) :** చిలిపిచేడ్ మండల కేంద్రంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనులను నూతన సర్పంచ్ అనిల్,ఉప సర్పంచ్ శ్రీరాములు సోమవారం ప్రారంభించారు. కూలీలకు పని కల్పించడమే దేయంగా ఈ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు.గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్,టెక్నికల్ అసిస్టెంట్ హనుమాడ్లు,పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా
# యువ నేత మహేందర్ సింగ్ ఏకగ్రీవం









**నార్సింగి, జనవరి 5 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని శంఖాపూర్ తాండా యువ సర్పంచ్ నేనావత్ మహేందర్ సింగ్ మరో మైలు రాయిని అందుకున్నారు. 29 ఏళ్ల ఈ యువ సర్పంచ్ బరిలో తొలిసారి నిలిచి మంచి మెజారిటీ తో గెలిచి తొలి మెట్టు అధిగమించి, అనంతరం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అది సాధించిన అనతి కాలంలోనే సర్పంచ్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా కాంగ్రెస్ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా స్థానాన్ని అందుకున్నారు. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్ష ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం మెదక్ పట్టణం లోని వెంకటేశ్వర గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా ఆవుల గోపాల్ రెడ్డి, గ్రామం జంగరాయి, ఉపాధ్యక్షుడిగా నార్సింగి మండల శంఖాపూర్ గ్రామ సర్పంచ్ నేనావత్ మహేందర్ సింగ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ సింగ్ మీడియా తో మాట్లాడుతూ తన పై నమ్మకాన్ని ఉంచి తనను ముందు సర్పంచ్ గా అనంతరం సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడిగా, మళ్ళీ ఇప్పుడు సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకాన్ని ఉంచి తనను జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్న సర్పంచ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చక్కటి వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పెద్దలు మైనంపల్లి హనుమంత్ రావు, చెరుకు శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సర్పంచ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు చక్కటి వెంకటేష్ యాదవ్, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు.

## ఘనంగా పిసిసి అధికార ప్రతినిధి బండారి శ్రీకాంత్ రావు జన్మదిన వేడుకలు



**గజ్వేల్ జనవరి 05(సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర పిసిసి అధికార ప్రతినిధి బండారి శ్రీ కాంత్ రావు జన్మదినం సందర్భంగా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్, గజ్వేల్ నియోజకవర్గం యువజన మాజీ అధ్యక్షులు కప్పర భాను ప్రకాష్ రావు ఆధ్వర్యంలో సోమవారం శ్రీ కొండపోచమ్మ దేవాలయం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అంతకుముందు శ్రీ కొండపోచమ్మ అమ్మవారీని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు,అనంతరం దేవాలయం ప్రాంగణంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని జీవితంలో ఇంకా ఉన్నంత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ డైరెక్టర్ కోట ఆశయ, నరేష్, మాజీ సర్పంచ్ బిక్షపతి,నాచారం డైరెక్టర్ సంతోష్ పంతులు,మాజీ ఎంపిటిసి సావిత్రి నరసింహులు, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ,వార్డు సభ్యులు రాజు,గుర్రం ఎల్లం,సీనియర్ నాయకులు కిష్టయ్య, నర్సింలు, కొండయ్య, మహేష్, యువజన నాయకులు స్వామి,రవి,వెంకట్, మనోజ్, రాజు,భాను చారి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- సర్పంచ్ దండెం ఆదర్శ్
- పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, వార్డు సభ్యులతో సర్పంచ్ ప్రత్యేక సమావేశం



**వెల్దుర్తి, జనవరి 5 (సిరి న్యూస్) :** గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడడానికి సిద్ధంగా ఉన్నట్లు సర్పంచ్ దండెం ఆదర్శ్ అన్నారు. సోమవారం వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి అలాగే పంచాయితీ సిబ్బంది,వార్డు సభ్యులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యా, వైద్యం, మౌలిక వసతులు, అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. ఎంతో నమ్మకంతో గ్రామ ప్రజలు మనందరినీ ఎన్నుకున్నారని, వాళ్ల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా అందరం కలిసికట్టుగా పని చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఉప సర్పంచ్ అలాగే వార్డు మెంబర్లను కోరారు. పంచాయతీ కార్యదర్శి, బలరాం రెడ్డి, ఉప సర్పంచ్ కమ్మరి శ్రావణ్ కుమార్,వార్డు సభ్యులు శాకారం శ్రీనివాస్ గౌడ్, మమ్మద్ హుస్సేన్, నర్సింలు, మహేందర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


# అర్చకుల సమస్యపై వినతిపత్రం అందజేత



**గజ్వేల్ జనవరి 05(సిరి న్యూస్)** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ కృష్ణవేణిని కలిసి దేవాలయాల అభివృద్ధి పనులు, జిల్లా అర్చకులకు ఎదురవుతున్న సమస్యల పరిస్కారం కోరుతూ వినతిపత్రం అందజేసిన సిద్దిపేట జిల్లా ఆర్చక సంఘ సభ్యులు అనంతరం కమిషనర్ సానుకూలంగా స్పందించారని సంఘ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నందబాల శర్మ, ఉపాధ్యక్షులు భూర్గోజు బాల బ్రహ్మము, మాణిక్య ప్రభు ప్రధాన కార్యదర్శి జంగం వీరభద్రయ్య కోశాధికారి రాజా మనోహర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులుగా నవీన్ జనరల్ సెక్రెటరీగా వెంకటేశ్వర్





**శివంపేట జనవరి 5 ( సిరి న్యూస్) :** మెదక్ జిల్లాలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర సర్పంచ్ లా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చక్కటి వెంకటేష్ యాదవ్ అధ్యక్షతన జిల్లా సర్పంచుల కార్యవర్గం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షులుగా ఆవుల గోపాల్, ఉపాధ్యక్షులుగా ఏం నవీన్ పెద్ద గొట్టిముక్కుల సర్పంచ్, జిల్లా జనరల్ సెక్రెటరీగా శివంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ ఎన్నికైనారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమూల సువాసిన్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మైపాల్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.